## క్లుప్తంగా

### హుండీ లెక్కింపు



హుండీ ఆదాయం లెక్కిస్తున్న సత్యసాయి సేవా సమితి సభ్యులు, ఆలయ సిబ్బంది

**వేములవాడఅర్బన్:** వేములవాడ మండలం అగ్రహారం హనుమాన్ ఆలయంలో రెండునెలల హుండీ ఆదాయాన్ని బుధవారం లెక్కించినట్లు ఆలయ ఈవో మారుతి తెలిపారు. రూ.3,83,477 ఆదాయం సమాకురినట్లు తెలిపారు. దేవాదాయశాఖ పరిశీలకులు సత్యనారాయణ, ఆలయ వ్యవస్థాపక వంశీయ ధర్మకర్త గౌరిశెట్టి మహేందర్, ఆలయ సిబ్బంది, సత్యసాయి సేవాసమితి సభ్యులు ఉన్నారు.

### దరఖాస్తుల ఆహ్వానం

**సిరిసిల్లటౌన్:** డిప్లొమా ఇన్ అగ్రికల్చరల్ ఎక్స్టెన్షన్ సర్వీసెస్ ఫర్ ఇన్పుట్ డీలర్స్(దేశీ)లో ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఆత్మ జిల్లా ప్రాజెక్ట్ డైరెక్టర్ భాస్కర్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. దేశీలో 80 దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని, జిల్లాలోని ఎరువుల విక్రయ, క్రిమిసంహారక లైసెన్స్, పదో తరగతి చదివిన డీలర్లు అర్హులుగా పేర్కొన్నారు. వారంలో ఒకరోజు చొప్పున 48 వారాలు శిక్షణ ఉంటుందన్నారు. దేశీ బ్యాచులు నిర్వహించేందుకు ఇద్దరు కమ్యూనిటీ ఫెసిలిటేటర్ల నియామకానికి దరఖాస్తులు చేసుకోవాలన్నారు. వ్యవసాయ డిగ్రీ లేదా పీజీ చేసి ఐదేళ్ల వ్యవసాయానికి సంబంధించిన రంగంతో పనిచేసిన అనుభవం ఉండాలన్నారు. మరిన్ని వివరాలకు కలెక్టరేట్‌లోని జిల్లా ఆత్మ కార్యాలయంలో సంప్రదించాలని, ఈనెల 31సాయంత్రం 5గంటల్లోపు దరఖాస్తులు అందించాలని కోరారు

**బోయినపల్లి:** మండలకేంద్రంలోని ఆదర్శపాఠశాల బాలికల వసతిగృహంలో నాన్‌టీచింగ్ స్టాఫ్ హెడ్ కుక్ 01, అసిస్టెంట్ కుక్ 02, నియామకాలకు అర్హులైనవారి నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు మండల విద్యాధికారి శ్రీనివాస దీక్షిత్ బుధవారం ఒక ప్రకటనలో తెలి పారు. ఇందులో హెడ్ కుక్ 01, అసిస్టెంట్ కుక్ 02 పోస్టులు ఉన్నట్లు పేర్కొన్నారు. హెడ్ కుక్ పోస్టుకు 10వ తరగతి, అసిస్టెంట్ కుక్ పోస్టుకు 7వ తరగతి పాసై ఉండాలన్నారు. స్థానిక అభ్యర్థులకు ప్రాధాన్యం ఉంటుందన్నారు. ఈ నెల 11నుంచి 18న సాయంత్రం 5 గంటల్లోపు ధ్రువీకరణ పత్రాలతో దరఖాస్తులను ఎంఈవో కార్యాలయంలో అందించాలని, 20న ఇంటర్వ్యూలు ఉంటాయని ఎంఈవో పేర్కొన్నారు.

### సేవలతోనే గుర్తింపు

**కోనరావుపేట:** ఉపాధ్యాయులు చేసిన సేవలతోనే ప్రజల్లో గుర్తింపు లభిస్తుందని ప్రధానోపాధ్యాయుడు శ్రీపతి శ్రీనివాస్ అన్నారు. కొలనూర్ ఉన్నత పాఠశాలలో పదోన్నతిపై వెళ్లిన ఉపాధ్యాయులు కమల్‌నయన్, రమాదేవిని బుధవారం ఘనంగా సన్మానించారు. ఉపాధ్యాయులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

### రేపు చెక్కుల పంపిణీ

**ఎల్లారెడ్డిపేట:** మండలంలోని పలుగ్రామాలలో లబ్ధిదారులకు ఈనెల 12న కల్యాణలక్ష్మి చెక్కులు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ చేతులమీదుగా పంపిణీ చేయనున్నట్లు తహసీల్దార్ రామచంద్రం బుధవారం తెలిపారు. లక్ష్మి-మల్లారెడ్డి కన్వెన్షన్‌లో మండలంలోని 151 మంది లబ్ధిదారులకు చెక్కులు మంజూరుచేస్తారన్నారు.

### ప్రత్యేక ప్రార్థనలు



**ఎల్లారెడ్డిపేట:** మండలంలోని సింగారంలో మసీదులో నిలిపిన పీరీల వద్ద బుధవారం బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఆయనవెంట నాయకులు సింగారం దేవరాజు, ఉస్మాన్, నర్సింలు తదితరులున్నారు.

**పరామర్శ**

మండలంలోని రాచర్లబొప్పాపూర్, ఎల్లారెడ్డిపేటలో వివిధ కారణాలతో ముగ్గురు మృతిచెందగా బాధిత కుటుంబాలను బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య బుధవారం పరామర్శించారు. బాధిత కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. నాయకులు ఎలగందుల నర్సింలు, పర్శరాములు, తదితరులున్నారు.

### రేషన్ కార్డులు అందించాలి

**ముస్తాబాద్:** అర్హులైన పేదలందరికీ రాష్ట్ర ప్రభుత్వం ఆహార భద్రత కల్పించాలని బీజేపీ స్వచ్ఛ భారత్ జిల్లా కన్వీనర్ అన్నమనేని శ్రీనివాస్‌రావు డిమాండ్ చేశారు. బుధవారం ఆయన మండలకేంద్రంలో విలేకరులతో మాట్లాడారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీమేరకు అర్హులైన పేదలకు రేషన్‌కార్డులు మంజూరు చేయాలన్నారు. గత ప్రభుత్వం పదేళ్లుగా పేదలకు రేషన్ కార్డులు మంజూరు చేయలేదన్నారు. ఆదివాసీలు, దళితులు, వెనుకబడిన వర్గాలను గుర్తించి వారికి ఆహార భద్రత కల్పించాల్సిన బాధ్యత కాంగ్రెస్ ప్రభుత్వంపై ఉందన్నారు. ఆరు గ్యారంటీ పథకాల అమల్లో రేషన్ కార్డు లింక్ ఉండడంతో లక్షలాది మంది పేదలకు పథకాలు అందడం లేదన్నారు.



### ప్రమాదమని తెలిసినా పట్టింపేది ?

**వేములవాడఅర్బన్:** కొదుముంజ ఆర్‌అండ్‌ఆర్ కాలనీకి ఎదురుగా ఉన్న కరీంనగర్-సిరిసిల్ల ప్రధాన రహదారిలోని నడి రోడ్డుపై పెద్ద గుంత ఏర్పడింది. గత పది రోజుల క్రితం గుంత ఉందని స్టిక్కర్, బండరాళ్లు ఏర్పాటు చేశారు. అవి అలాగే ఉంటున్నాయి తప్ప.. రోడ్డుపై ఉన్న గుంతను పూడ్చాలనే ధ్యాస అధికారులు లేదని స్థానికులు వాపోతున్నారు. దీంతో రాత్రిపూట ప్రమాదాలబారిన పడే అవకాశముందని, గుంతను పూడ్చాలని వాహనదారులు కోరుతున్నారు.



### నిరుపయోగంగా బస్‌షెల్టర్

**కోనరావుపేట:** మండలంలోని ధర్మారంలోని ప్రయాణ ప్రాంగణం నిరుపయోగంగా మారింది. కొంతకాలంగా ఇక్కడ ఆర్టీసీ బస్సులు నిలపకుండా వేరే చోట ఆపుతుండటంతో అలంకారప్రాయంగానే ఉంటోంది. దీంతో బస్‌షెల్టర్ ప్రాంగణంలో పిచ్చిమొక్కలు ఏపుగా పెరిగాయి. వర్షాకాలం కావడంతో పాములు, విష పురుగులు తిరిగే ప్రమాదం ఉంది. అధికారులు పిచ్చిమొక్కలు తొలగించి బస్‌షెల్టర్‌ను వినియోగంలోకి తేవాలని పలువురు కోరుతున్నారు.



### రాజన్నకు మొక్కులు

**వేములవాడ:** రాజన్నను బుధవారం 10వేల మంది భక్తులు దర్శించుకున్నారు. ధర్మగుండంలో స్నానాలుచేసి అభిషేకాలు, అన్నపూజలు, కల్యాణాలు, అమ్మవారికి కుంకుమపూజ మొక్కులు చెల్లించుకున్నారు. కల్యాణకట్టలో తలనీలాలు సమర్పించి కోడెమొక్కు చెల్లించుకున్నారు. ఈవో వినోద్‌రెడ్డి, ఏఈవో ప్రతాప నవీన్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఆలయంలో విధులు నిర్వహించే ఉద్యోగులు డ్రెస్‌కోడ్ పాటించాలని ఈవో ఆదేశాలు జారీ చేశారు. డ్రెస్‌కోడ్ పాటించని ఉద్యోగులకు జరిమానా విధించనున్నట్లు హెచ్చరించారు.

## కార్మికుల సమస్యలు పరిష్కరించాలి



నిరసన తెలుపుతున్న సీఐటీయూ నాయకులు

**సిరిసిల్లటౌన్:** కేంద్రంలోని బీజేపీ సర్కారు పెండింగ్‌లో ఉన్న కార్మికుల డిమాండ్లను పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి అన్నల్‌దాస్ గణేశ్ డిమాండ్ చేశారు. బుధవారం కార్మికుల డిమాండ్స్ డే సందర్భంగా పట్టణంలో ర్యాలీ నిర్వహించి ఆర్డీవో కార్యాలయం వద్ద నిరసన తెలిపారు. కార్మికుల హక్కులు కాలరాసేలా తీసుకొచ్చిన నల్లచట్టాలను రద్దు చేయాలని కోరారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం హామీలను వెంటనే అమలు చేయాలన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలపై శ్రామికుల సమస్యల సాధన కోసం 'ఆల్ ఇండియా వర్కర్స్ డిమాండ్స్ డే' నిర్వహించినట్లు పేర్కొన్నారు. అనంతరం ఆర్డీవో కార్యాలయంలో వినతిపత్రం అందించారు. నాయకులు ఎలిగేటి రాజశేఖర్, సిరిమల్ల సత్యం తదితరులు పాల్గొన్నారు.

## పోస్టల్ పథకాలు వినియోగించుకోవాలి



చెక్కు అందిస్తున్న పోస్టల్ ఎస్పీ శివాజీ

**బోయినపల్లి:** పోస్టల్ పథకాలను ప్రజలు వినియోగించుకోవాలని కరీంనగర్ డివిజన్ పోస్టల్ సూపరింటెండెంట్ శివాజీ పేర్కొన్నారు. మండలంలోని దుండ్రపల్లి గ్రామానికి చెందిన కందుల భూమిరెడ్డి ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతిచెందాడు. టాటా జీఏజీ ప్రమాద బీమా పాలసీ తీసుకోగా బాధిత కుటుంబ సభ్యులకు బోయినపల్లి సబ్ పోస్టు ఆఫీస్ పరిధిలోని వట్టెంల బీఓలో బుధవారం రూ.10 లక్షల చెక్కును పోస్టల్ ఎస్పీ శివాజీ అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీమా పాలసీ తీసుకొని ఏడాదికి రూ.520 ప్రీమియం చెల్లిస్తే ప్రమాదాలు జరిగినపుడు బాధిత కుటుంబాలకు బీమాతో భరోసాగా ఉండవచ్చాన్నారు. ఐపీపీబీ బ్రాంచ్ మేనేజర్ తొర్తి రాజేశ్ మాట్లాడుతూ 18 నుంచి 65ఏళ్లలోపు ఉన్నవారు బీమా తీసుకుంటే ప్రమాదంలో మృతిచెందితే కుటుంబాలకు ఆసరాగా ఉంటుందన్నారు. ఈనెల 31 వరకు ప్రతీ తపాలా కార్యాలయంలో ప్రత్యేక శిబిరాల ద్వారా బీమా చేసుకోవచ్చని సూచించారు. కార్యక్రమంలో మేనేజర్ రేవతి, పోస్టల్ ఇన్‌స్పెక్టర్ అశోక్‌కుమార్, బోయినపల్లి ఎస్‌వో ఎస్పీఎం స్వామి, మేయిల్ ఓవర్సీస్ మల్లేశం, వట్టెంల బీపీఎం రాజు, పోస్టల్ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

### విద్యుత్ స్తంభాలు ఏర్పాటు



సాక్షి స్పందన

**వేములవాడఅర్బన్:** వేములవాడ మండలం ఆరెపల్లిలోని ఇళ్లపై విద్యుత్ వైర్లు వే లాడుతూ రేకులకు తగులుతూ ప్రమాదకరంగా ఉన్నాయని మంగళవారం 'సాక్షి'లో 'ఇళ్ల మ ధ్యే వేలాడుతున్నాయ్' అనే శీ ర్షికన కథనం ప్రచురితమైంది. స్పందించిన సెస్ అధికారులు గ్రామాన్ని సందర్శించి అవసరమున్న చోట రెండు మిడిల్ పోల్స్‌ను వే శారు. ఆనంతరం గ్రామంలోని ఉన్న లూజ్‌వైర్లను సరిచేసినట్లు వేములవాడ సెస్ ఏడీ శ్రీధర్ తెలిపారు.

### ఆలిండియా కాంటెస్ట్‌లో ప్రతిభ

**ఎల్లారెడ్డిపేట:** మండలకేంద్రంలోని విజ్ఞాన్ ఇంగ్లిష్ మీడియం పాఠశాల విద్యార్థులు గతేడాది రాసిన ఆలిండియా టాలెంట్ ఒలింపియాడ్ కాంటెస్ట్‌లో ప్రతిభచాటారని స్కూల్ కరస్పాండెంట్ మహమ్మద్ లతీఫ్ తెలిపారు. తమ పాఠశాల విద్యార్థులు సురభి, ధనుజ రాష్ట్రస్థాయిలో 6వ ర్యాంకు, బుర్క నిహాల్ 15వ ర్యాంకు సాధించినట్లు తెలిపారు. ఎక్సలెన్స్ మోడల్‌లో ఆకుల సాయిచంద్ 3వ ర్యాంకు, మహమ్మద్ ఆర్మాన్, సీహెచ్ శరణ్య, ఎస్.ధనుంజ, పి.అక్షయ, కె.సాహితి గోల్డ్ మెడల్ సాధించారని, జోహా, ధరణి, సీహెచ్ రిశ్వంత్ సిల్వర్ మెడల్, టి.హాసిని, ఎస్.అబిస్త, టి.అలేఖ్య బ్రాంజ్ మెడల్స్ సాధించినట్లు చెప్పారు. ప్రిన్సిపాల్ శరత్‌కుమార్, ఉపాధ్యాయులు వారిని అభినందించారు.

## నిస్వార్థంగా పనిచేసేవారికి గుర్తింపు

- వేములవాడ బీఆర్‌ఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జి చల్మెడ లక్ష్మీ నర్సింహారావు



మాట్లాడుతున్న చల్మెడ లక్ష్మీనర్సింహారావు

**వేములవాడ:** బీఆర్‌ఎస్ పార్టీని కాపాడుకుంటూ ప్రజల పక్షాన నిలబడాలని ఆపార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి చల్మెడ లక్ష్మీ నర్సింహారావు అన్నారు. పట్టణంలోని ఆయన నివాసంలో పదవీకాలం ముగిసిన ప్రజాప్రతినిధులను బుధవారం ఘనంగా సన్మానించారు. నిస్వార్థంగా పనిచేసే వారికి ఎప్పటికైనా గుర్తింపు ఉంటుందన్నారు. ప్రజల్లో పార్టీ బలంగా ఉందని, రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటాలన్నారు. ఎన్నికల సమయంలో మధ్యమానేరు ముంపు గ్రామాలకిస్తానన్న రూ. 5.04 లక్షలు అందజేతపై ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ కటాఫ్ తేదీ తెలపాలన్నారు. పార్టీ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య మాట్లాడుతూ పార్టీ తిరిగి అధికారంలోకి వచ్చేందుకు ప్రతిఒక్కరూ కష్టపడాలన్నారు. జెడ్పీ మాజీ చైర్‌పర్సన్ న్యాలకొండ అరుణ మాట్లాడుతూ పనిచేసే వారికే పదవులు వస్తాయన్నారు. అనంతరం మాజీ ప్రజాప్రతినిధులను చల్మెడ ఘనంగా సన్మానించారు.

## మంజూరైన రోడ్డును రద్దు చేసింది కాంగ్రెస్సే



అగ్రిమెంట్ రద్దు పత్రాలను చూపుతున్న బీఆర్‌ఎస్ నాయకులు

**ముస్తాబాద్:** బీఆర్‌ఎస్ ప్రభుత్వ హయాంలో మాజీ మంత్రి కేటీఆర్ ముస్తాబాద్ నుంచి మోహినికుంట వరకు రోడ్డు విస్తరణకు నిధులు మంజూరు చేయిస్తే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక రద్దు చేసిందని బీఆర్‌ఎస్ మండల, పట్టణాధ్యక్షులు బొంపెల్లి సురేందర్‌రావు, ఎద్దండి నర్సింహారెడ్డి అన్నారు. మండలకేంద్రంలోని పార్టీ కార్యాలయంలో బుధవారం విలేకరులతో మాట్లాడారు. గతేడాది ఆగస్టులో ముస్తాబాద్, మోహినికుంట మధ్య 5 కిలోమీటర్ల రోడ్డు విస్తరణకు మాజీ మంత్రి కేటీఆర్ రూ.14కోట్లు మంజూరుచేశారన్నారు. డిసెంబర్‌లో అగ్రిమెంట్ కూడా జరిగిందని, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక నిధులు రద్దు చేసిందన్నారు. నిధులను తిరిగి మంజూరు చేయించే బాధ్యత కాంగ్రెస్ నాయకులదేనన్నారు. లేకపోతే ఆందోళన కార్యక్రమాలు చేపడుతామన్నారు. సమావేశంలో చెవుల మల్లేశం, మనోహర్, స్వామి, నల్ల న ర్సయ్య, నవాజ్, కోడె శ్రీను, నర్సింలు పాల్గొన్నారు.

## పాఠశాలల నిర్మాణాలు పూర్తిచేయాలి

**తంగళ్లపల్లి:** మండలకేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత, ప్రాథమిక పాఠశాల నిర్మాణాలు త్వరగా పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝాకు బీజేపీ మండల సీనియర్ నాయకులు నులుగొండ శ్రీనివాస్, గజభీంకార్ సంతోష్ బుధవారం కలెక్టరేట్‌లో వినతిపత్రం అందజేశారు. వారు మాట్లాడుతూ పాఠశాలను మోడ్రన్‌గా నిర్మిస్తామని మెగా కంపెనీ వారు పాత భవనాలను కూల్చివేశారని, ఏడాదైనా నిర్మాణాన్ని మధ్యలోనే నిలిపివేశారని ఆరోపించారు. దాదాపు 400 మంది విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని, సరిపడా తరగతి గదులు లేక చెట్లకింద చదువుకుంటున్నట్లు తెలిపారు. నూతన భవనాల నిర్మాణాలు త్వరగా చేపట్టేలా చూడాలని కోరారు.

### దొంగసొత్తును కొనుగోలు చేయొద్దు



**తంగళ్లపల్లి:** మండలంలో స్క్రాప్ వ్యాపారం చేసే షాపుల యజమానులు దొంగసొత్తును కొనుగోలు చేయొద్దని సిరిసిల్ల రూరల్ సీఐ మొగిలి అన్నారు. బుధవారం మండలకేంద్రంలోని పోలీస్‌స్టేషన్ ఆవరణలో స్క్రాప్ షాపు యజమానులతో సమావేశం నిర్వహించారు. సీఐ మాట్లాడుతూ దొంగసొత్తును అమ్మేవారి వివరాలను పోలీసులకు తెలపాలని, షాపులో కొనే ప్రతి వస్తువు వివరాలకు సంబంధించి రికార్డులు రాయాలన్నారు. నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎస్సై సుధాకర్, పోలీస్‌సిబ్బంది, స్క్రాప్‌షాపుల యజమానులు పాల్గొన్నారు.

## సంక్షిప్త వార్తలు

- **పర్యావరణ పరిరక్షణ ప్రతిఒక్కరి బాధ్యత**

**సిరిసిల్లఎడ్యుకేషన్:** పర్యావరణ పరిరక్షణ ప్రతిఒక్కరి బాధ్యతని ఉపాధ్యాయులు సూచించారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని నేషనల్ గ్రీన్ కాప్స్, విద్యాశాఖ ఆధ్వర్యంలో జిల్లాలోని అన్ని పాఠశాలల 8, తొమ్మిదో తరగతుల విద్యార్థులకు కవితలు, పోస్టర్ తయారీ పోటీలు బుధవారం నిర్వహించారు. సిరిసిల్ల కుసుమ రామయ్య జెడ్పీ ఉన్నత పాఠశాలకు చెందిన తొమ్మిదో తరగతి విద్యార్థి వేముల హర్షితకు కవితల పోటీలో ప్రథమ బహుమతి సాధించింది. అనంతరం ఉపాధ్యాయులు మాట్లాడుతూ పర్యావరణంపై విద్యార్థులకు అవగాహన ఉండాలన్నారు. కార్యక్రమంలో సైన్స్ ఉపాధ్యాయులు హజునాయక్, శ్రీహరి ఉపాధ్యాయులు రవీందర్, మహేందర్ రెడ్డి, గోవిందరావు, శంకర్ గౌడ్, సరిత, మల్లేశం, సంధ్యారాణి, సాంబయ్య, ఫాతిమా లక్ష్మీనారాయణ, మంజులత, నసీరుద్దీన్, సమ్మయ్య, ప్రభాకర్ శ్రీనివాస్ రెడ్డి, రాములు, లింగమూర్తి, వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

- **పనులు త్వరగా పూర్తిచేయాలి**

**వేములవాడఅర్బన్:** వేములవాడ మండల పరిషత్ ఆవరణలోని నూతనంగా నిర్మిస్తున్న కేడీసీసీ బ్యాంక్ నిర్మాణ పనులను జిల్లా కోపరేటివ్ బ్యాంక్ చైర్మన్ కొండూరి రవీందర్‌రావు బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ పనులను త్వరగా పూర్తి చేయాలన్నారు. ప్యాక్స్ చైర్మన్ ఏనుగు తిరుపతిరెడ్డి, బ్యాంక్ మేనేజర్ సాయి తదితరులు ఉన్నారు.

- **ఉపాధిహామీ రికార్డుల పరిశీలన**

**వీర్నపల్లి:** మండలంకేంద్రంలోని ఉపాధిహామీ కార్యాలయంలో బుధవారం ఫైనాన్స్ మేనేజర్ దేశాయ్, హెచ్‌ఆర్ మేనేజర్ నాగరాజు ఉపాధి హామీ పనులకు సంబంధించిన పలు రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా సిబ్బంది తగు సూచనలు చేశారు. కార్యక్రమంలో ఏపీవో శ్రీహరి, కంప్యూటర్ ఆపరేటర్ హరీశ్ బాబు, సాంకేతిక సహాయకులు, తదితరులు ఉన్నారు.

- **గీత కార్మికుడికి గాయాలు**

**కోనరావుపేట:** తాటిచెట్టుపై నుంచి గీత కార్మికుడికి తీవ్రగాయాలయ్యాయి. గ్రామానికి చెందిన అతికం శ్రీనివాస్ గౌడ్ బుధవారం ఉదయం తాటిచెట్టుపై కల్లు గీసి కిందికి దిగుతున్నాడు. ఈ క్రమంలో చెట్టు పైనుంచి జారిపడటంతో తీవ్రగాయాలయ్యాయి. తోటి కార్మికులు గమనించి చికిత్స నిమిత్తం సిరిసిల్లలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు.



### ఘనంగా పోచమ్మ బోనాలు

**తంగళ్లపల్లి:** మండలంలోని బద్దెనపల్లి గ్రామంలో బుధవారం బేడా బుడగ జంగాల సంఘం ఆధ్వర్యంలో పోచమ్మ బోనాలు ఘనంగా నిర్వహించారు. మహిళలు నెత్తిన బోనాలు ఎత్తుకుని డప్పుచప్పుళ్లు, శివసత్తుల పూనకాలతో ఊరేగింపుగా వెళ్లి అమ్మవారికి బోనం మొక్కులు చెల్లించుకున్నారు. సంఘం అధ్యక్షుడు వనరాశి అంజయ్య, డొక్క యాదగిరి, సభ్యులు చింతల శ్రీనివాస్, వనరాశి మల్లేశం, చింతల రంగయ్య, హనుమండ్లు, గోపాల్, మహిళలు, చిన్నారులు పాల్గొన్నారు.

## ఘనంగా కేకే జన్మదిన వేడుకలు



సిరిసిల్ల టౌన్: పట్టణంలోని గాంధీచౌక్‌లో కేక్ కట్‌చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

**సిరిసిల్లటౌన్:** కాంగ్రెస్ పార్టీ సిరిసిల్ల నియోజకవర్గ ఇన్‌చార్జి కే.కే మహేందర్‌రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. పార్టీ పట్టణ అధ్యక్షుడు చొప్పదండి ప్రకాశ్ నేతృత్వంలో గాంధీచౌక్‌లో కేక్ కోసి సంబరాలు నిర్వహించారు. పట్టణంలోని పలువార్డుల్లో నాయకులు వేడుకలు, సామాజిక కార్యక్రమాలను నిర్వహించారు. జిల్లా ఆస్పత్రిలో పండ్లు పంపిణీ చేశారు. నాయకులు ఆకునూరి బాలరాజు, గడ్డం నర్సయ్య, దేవరాజు, మ్యాన ప్రసాద్, వెంగల అశోక్, మడుపు శ్రీదేవి, కాముని వనిత, వెల్ముల స్వరూప తదితరులు పాల్గొన్నారు.

**ముస్తాబాద్:** మండలకేంద్రంలో కేకే మహేందర్‌రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. భారీ కటౌట్‌లు ఏర్పాటు చేసి రాజీవ్‌చౌక్‌లో కేక్ కట్ చేశారు. శ్రీ వీరాంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యే క పూజలు చేశారు. మాజీ జెడ్పీటీసీ గుండం నర్స య్య, పట్టణాధ్యక్షుడు గజ్జెల రాజు, మాజీ ఎంపీటీసీ శ్రీను, మాజీ ఏఎంసీ చైర్మన్ అంజన్‌రావు, డీసీసీ ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్, బాల్‌రెడ్డి, వెల్ముల రాంరెడ్డి, కొండయ్య తదితరులు పాల్గొన్నారు.

**తంగళ్లపల్లి:** కేకే.మహేందర్ రెడ్డి జన్మదిన వేడుకలను మండల అధ్యక్షుడు ప్రవీణ్ జే టోని ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మండలకేంద్రంలోని మార్కండేయ దేవాలయ హాల్‌లో రక్తదానంతోపాటు మండెపల్లి ప్రభుత్వ వృద్ధాశ్రమంలో వృద్ధులకు పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు లింగాల భూపతి, సత్తు శ్రీనివాస్‌రెడ్డి, చుక్క రాజశేఖర్, మునిగెల రాజు, బైరినేని రాము, మిరాల శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

**వీర్నపల్లి:** మండలకేంద్రంతో పాటు అన్ని గ్రామాల్లో కేకే మహేందర్ రెడ్డి జన్మదిన వేడుకలను కాంగ్రెస్ మండల అధ్యక్షుడు భూత శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించారు. యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు తిరుపతి యాదవ్ బంజేరు గ్రామంలో విద్యార్థులకు పెన్నులు, నోట్ బుక్స్ అందించారు. కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. కాంగ్రెస్ నాయకులు పంబాల దేవరాజు, లక్ష్మణ్, చంద్రమౌళి, హరిలాల్, రాకేశ్, రాములు, పర్లపల్లి దేవయ్య, గుగులోత్ రవి, మల్లయ్య, చిరంజీవి పాల్గొన్నారు.

**ఎల్లారెడ్డిపేట:** మండలకేంద్రంలో కాంగ్రెస్ ఆధ్వర్యంలో బస్టాండ్‌లో కేక్ కట్ చేసి కార్యకర్తలకు మిఠాయిలు పంపిణీ చేశారు. శ్రీ షిరిడీ సాయిబాబా ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఆస్పత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షు డు దొమ్మాటి నర్సయ్య, మండల అధ్యక్షుడు సద్ది లక్ష్మారెడ్డి, నాయకులు రాజయ్య, చేపూరి రాజేశం, గౌస్, లింగంగౌడ్, చెన్ని బాబు, రాములు, బాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నా రు. ఎల్లారెడ్డిపేట కాంగ్రెస్ నాయకులు హైదరాబాద్‌లో కేకే మహేందర్‌రెడ్డిని ఆయన నివాసంలో కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. బ్లాక్ కాంగ్రెస్ అ ధ్యక్షుడు దొమ్మాటి నర్సయ్య, మండల అధ్యక్షుడు సద్ది లక్ష్మారెడ్డి, నాయకులు కొండాపురం శ్రీని వాస్ రెడ్డి ఉన్నారు.

**గంభీరావుపేట:** మండలకేంద్రంలోని ప్రభుత్వాసుపత్రిలో కాంగ్రెస్ నాయకులు రోగులకు పండ్లు పంపిణీ చేశారు. అనంతరం రక్తదాన శిబిరం నిర్వహించారు. మండలకేంద్రంలో కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. మండలశాఖ అధ్యక్షుడు హమీద్, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి పర్శ హన్మండ్లు, కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు కొమిరిశెట్టి తిరుపతి, జిల్లా ప్రధాన కార్యదర్శి రాంచంద్రారెడ్డి, నాయకులు చంద్రశేఖర్, కుమార్, భాస్కర్, సతీశ్‌రెడ్డి, అన్వర్, వంశీ, సందీప్, బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

### చెక్కులు పంపిణీ చేయాలి

**ఎల్లారెడ్డిపేట:** మండలంలోని పలుగ్రామాల్లోని లబ్ధిదారులకు మంజూరైన కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను వెంటనే పంపిణీ చేయాలని బీఆర్‌ఎస్ నాయకులు డిమాండ్ చేశారు. బుధవారం డిప్యూటీ తహసీల్దార్ సత్యనారాయణకు వినతిపత్రం అందించారు. మంజూరైన చెక్కులను కాంగ్రెస్ నాయకులు పంపిణీ చేయడం లేదని వారు వాపోయారు.



## శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే చర్యలు



గర్జనపల్లిలో కవాతు నిర్వహిస్తున్న పోలీసులు

**వీర్నపల్లి:** మండలంలోని శాంతినగర్, గర్జనపల్లి, జవహర్‌లాల్ నాయక్ తండా, ఎర్రగడ్డ తండాల్లో బుధవారం సిబ్బందితో కలిసి కవాతు నిర్వహించినట్లు ఎస్సై రమేశ్ అన్నారు. ఇప్పటికే పలు కేసుల్లో నిందితులుగా ఉన్నవారిని గుర్తించి రౌడీషీట్‌లను ఓపెన్ చేయనున్నట్లు తెలిపారు. ఎవరైనా శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.